# గాన-స్వర మాంత్రికులు

.. తెలుగు సినీ సరాగాలు



భారత్ భాషాభూషణ్

నిట్టల గోపాలకృష్ణ (లక్ష్మణరేఖ)

# విషయ సూచిక


| నెం. | పేరు | పేజీ నెం. |
|---|---|---|
| 1. | భారతీయ సినిమా శతజయంతి – సంగీత ప్రయాణం | 1 |
| | **గాయకులు** | |
| 2. | రావు బాల సరస్వతి | 5 |
| 3. | వి. నాగయ్య | 10 |
| 4. | కన్నాంబ | 14 |
| 5. | భానుమతి | 16 |
| 6. | ఎ.పి. కోమల | 19 |
| 7. | పి. లీల | 22 |
| 8. | ఘంటసాల | 26 |
| 9. | ఎస్. వరలక్ష్మి | 30 |
| 10. | కె.బి.కె. మోహన్ రాజు | 32 |
| 11. | జిక్కి | 35 |
| 12. | మాధవపెద్ది సత్యం | 38 |
| 13. | పిఠాపురం నాగేశ్వరరావు | 40 |
| 14. | జమునా రాణి | 44 |
| 15. | స్వర్ణలత | 47 |
| 16. | పి. సుశీల | 49 |
| 17. | ఎ.ఎం. రాజా | 52 |
| 18. | పి.బి. శ్రీనివాస్ | 56 |
| 19. | ఎస్. జానకి | 59 |
| 20. | ఎల్.ఆర్. ఈశ్వరి | 63 |
| 21. | ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం | 67 |
| 22. | కె.ఎస్. చిత్ర | 71 |
| 23. | బాల మురళీకృష్ణ | 74 |
| 24. | ఎస్.పి. శైలజ | 76 |
| 25. | వి. రామకృష్ణ దాస్ | 78 |
| 26. | వాణీ జయరాం | 81 |
| 27. | మనో | 84 |
| 28. | కె.జె. యేసుదాస్ | 87 |
| 29. | హరిహరన్ | 90 |
| 30. | దేవి శ్రీ ప్రసాద్ | 94 |
| 31. | సాధన సర్గం | 99 |
| 32. | ఉదిత్ నారాయణ ఝా | 102 |

## సంగీత దర్శకులు


| | | |
|---|---|---|
| 1. | బాలాంత్రపు రజనీ కాంతరావు | 107 |
| 2. | పట్రాయని సంగీత రావు | 110 |
| 3. | బి.ఎన్.ఆర్. | 112 |
| 4. | గాలిపెంచల నరసింహారావు | 115 |
| 5. | సుసర్ల దక్షిణామూర్తి | 117 |
| 6. | సి.ఆర్. సుబ్బరామన్ | 120 |
| 7. | అశ్వత్థామ | 123 |
| 8. | పెండ్యాల | 125 |
| 9. | సాలూరి రాజేశ్వరరావు | 129 |
| 10. | ఎం.ఎస్. విశ్వనాథన్ | 133 |
| 11. | టి. చలపతి రావు | 137 |
| 12. | టి.వి. రాజు | 139 |
| 13. | జె.వి. రాఘవులు | 143 |
| 14. | ఆది నారాయణరావు | 147 |
| 15. | మాష్టర్ వేణు | 151 |
| 16. | యం. పూర్ణచంద్రరావు (చాంద్) | 155 |
| 17. | కె.వి. మహదేవన్ | 157 |
| 18. | రమేష్ నాయుడు | 160 |
| 19. | బి. శంకర్ | 162 |
| 20. | సత్యం | 165 |
| 21. | మాధవపెద్ది సురేష్ చంద్ర | 167 |
| 22. | కోదండ పాణి | 169 |
| 23. | ఇళయ రాజా | 172 |
| 24. | రాజన్ - నాగేంద్ర | 176 |
| 25. | చక్రవర్తి | 179 |
| 26. | విద్యాసాగర్ | 182 |
| 27. | యం.యం. కీరవాణి | 184 |
| 28. | రాజ్-కోటి | 187 |
| 29. | సాలూరి వాసూరావు | 190 |
| 30. | ఆర్.పి. పట్నాయక్ | 192 |
| 31. | వందేమాతరం శ్రీనివాస్ | 194 |
| 32. | మణిశర్మ | 196 |
| 33. | ఎ.ఆర్. రెహమాన్ | 198 |
| 34. | ఎం.ఎం. శ్రీలేఖ | 201 |
| 35. | చక్రి | 202 |

# రావు బాల సరస్వతి



28 ఆగస్టు 1927 తేదీన గుంటూరు జిల్లా పుట్టూరులో జన్మించారు. దర్శకులు సి. పుల్లయ్యగారు బాలనటులతో నిర్మించిన సతీ అనసూయ, భక్త ధృవ, బాలయోగిని, తిరునీల కంఠర్ (తమిళ్)లో ఆమె నటించారు. 1937లో భక్త తుకారాం (తమిళ్), భక్త కుచేలలో నటించారు.

1936లో తమిళనాట సుప్రసిద్ధ గాయకులు త్యాగరాజ భాగవతార్‌తో కలసి పాడారు. బాల సరస్వతి గూడవల్లి రామబ్రహ్మం నిర్మించిన 1940లో 'ఇల్లాలు' చిత్రంలో సంగీత దర్శకులు ఎస్. రాజేశ్వరరావు గారితో కలసి నటించారు బాల సరస్వతి. నటించడమే కాదు – "సుమకోమలా" పాట కూడా పాడారు.

చిత్తూరు వి. నాగయ్య గారి భాగ్యలక్ష్మిలో కమలా కోట్నిస్‌కి పాడారు. సంగీత దర్శకత్వం భీమవరపు నరసింహారావు.

సదాశివ బ్రహ్మం గారు దర్శకత్వం వహించిన 'రాధిక' చిత్రంలో కథానాయికగా నటించారు. తర్వాత నటించడం తగ్గించుకున్నారు. 1944లో బాలసరసర్వతి కోలంక (వెలమ) రాజా గార్ని వివాహం చేసుకున్నారు.

రాచమర్యాదలు అడ్డురావడంచే బయటకెళ్ళి పాడలేక ఆమె తన కళా జీవితాన్ని వదులుకున్నారు. ఆ రాచరిక మర్యాదలు ఇంకా పాటిస్తూనే వుంటారు. అప్పట్లో కోలంక బాల సరస్వతిగా పేరు టైటిల్స్‌లో వేసేవారు.

# ఘంటసాల



కృష్ణా జిల్లా చౌటుపల్లి గ్రామంలో 1922 డిసెంబర్ 4 తేదీన సూర్యనారాయణ, రత్తమ్మల నోముల పంటగా ఘంటసాల వెంకటేశ్వరరావు గారు జన్మించారు. కీర్తి మిగుల్చుకుని, దైవంలో లీనమైన కొద్దిమంది మహామహులలో ఘంటసాల ఒకరని నిస్సంకోచంగా, గర్వంగా ప్రతి తెలుగు వాడు చెప్పుకోవచ్చు.

చిన్నతనంలో భగవన్నామ సంకీర్తనలు ఎక్కడ జరిగితే అక్కడికి తన తండ్రి సూర్యనారాయణతో బాటు వెళ్లి ఆయన లయబద్ధపు మృదంగ విన్యాసాలతో బాల భరతుడిగా తన నాట్యరవళితో ప్రజల హర్షద్వానాలు అందుకున్నారు మన ఘంటసాల.

తన 11వ యేటనే తండ్రి కనిపించని లోకాలకు వెళ్ళిపోగా.... పోతూ.. పోతూ 'సంగీత విద్యనభ్యసించి తరించమన్న' తన తండ్రి మాటలను ఆజ్ఞగా శిరసా వహించిన ఘంటసాల దినదిన ప్రవర్ధమానుడై "మది శారదా దేవి మందిరమే" అంటూ సంగీతసాధన ఆసేతుహిమాచల పర్యంతం ప్రతిధ్వనించింది. తండ్రి మరణానంతరం ఘంటసాల చాలా ఇబ్బందుల నెదుర్కున్నారు. సంగీతం నేర్చుకోవాలనే తపనతో అనేక ప్రయత్నాలు చేసి విసిగి వేసారి, తన చేతి ఉంగరాన్ని అమ్మి, విజయనగరం చేరుకున్నారు. అక్కడ సంగీత కళాశాలలో శ్రీయుతులు పట్రాయని సీతారామశాస్త్రి, ఆదిభట్ల నారాయణదాసు, ద్వారం వెంకట స్వామి నాయుడు సన్నిధిలో సంగీత

# పి. సుశీల



పి. సుశీల విజయనగరంలో 1939 నవంబర్ 13న జన్మించారు. తండ్రి ముకుందరావు. న్యాయవాది. ఆయనకూ సంగీతం అంటే ఎంతో ఇష్టం. అందుకే కుమార్తెను సంగీతంలో శిక్షణ ఇప్పించారు. విజయనగరం సంగీత కళాశాలలో ద్వారం వెంకటస్వామి గారు ప్రిన్సిపాల్‌గా వున్న రోజులు. ఆ కళాశాలలో చేరి గాత్రంలో డిప్లమా చేసి ఉత్తీర్ణులయ్యారు. 12వ యేట చిన్నతనంలోనే కచేరీలు చేసేవారు. మద్రాసు మ్యూజిక్ అకాడమీలో ముసిరి సుబ్రహ్మణ్యం అయ్యర్ దగ్గర శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు.  సుశీల స్వరం మెచ్చిన ఎం.ఎస్. సుబ్బలక్ష్మి తనే స్వయంగా ఆమెకు సంగీతం నేర్పించారు. అప్పుడు ఎక్కువగా విజయవాడ, హైదరాబాద్, మద్రాసు రేడియోల్లో పాటలు పాడడంతో పెండ్యాల దృష్టిలోకొచ్చారు.

1951 సం॥లో పెండ్యాలగారు తల్లిప్రేమ సంగీత దర్శకులిగా వుంటున్న సమయంలో సుశీల గార్ని పిలిపించి పాడించారు.  అదే సినిమా తమిళంలో పెత్రత్తాయ్. దాంట్లో కూడా ఆమెచే పాడించారు. ఆ పాటలు విని, ఆమె స్వరంలోని మార్దవాన్ని గుర్తించిన ఎ.వి.ఎం. చెట్టియార్ వారి సంస్థలో నెల జీతానికి మూడేళ్ల కాంట్రాక్ట్ మీద ఆమెను ఆర్టిస్టుగా చేర్చుకున్నారు. **'సంఘం'** చిత్రంలో ఆమె పాడినపాట 'సుందరాంగం మరువుగలేనోయ్' హిట్ అయ్యింది. మూడేళ్ల తర్వాత, 1955లో దుక్కిపాటి మధుసూదనరావు గారు **దొంగరాముడు** సినిమా తీస్తూ సుశీల చేత జమునకు పాట

# పి.బి. శ్రీనివాస్



ప్రతివాద భయంకర శ్రీనివాస్. అనేది ఆయన పూర్తి పేరు. పి.బి. శ్రీనివాస్ 22 సెప్టెంబర్ 1930న తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో జన్మించారు. చిన్నతనం నుండి సంగీతం, సాహిత్యం అంటే ఇష్టపడి నేర్చుకుంటూ, చదువుతో బాటు ముందుకెళ్లారు. మద్రాసు లా కాలేజీలో చదివారు. అప్పట్లో ఎస్.ఎస్. వాసన్‌గారు **'మిస్టర్ సంపత్'** హిందీ చిత్రం తీస్తుంటే దాంట్లో పి.బి. శ్రీనివాస్ చేత బృందగానంలో ఓ ఛాన్స్ ఇచ్చి పాడించారు. 1952 తర్వాత **'సీతారామ కళ్యాణం'**లో 'దేవదేవ పరంధామా' అనే పాటను పాడేరు. రచన జూ॥ సముద్రాల – సంగీతం గాలి పెంచల నరసింహారావు.

1956లో **భలే రాముడు**లో భయమేల ఓ మనసా! భగవంతుని లీలా!, ఆర్. నాగేంద్రరావు (ఆర్.ఎన్.ఆర్. పిక్చర్స్) నిర్మించే 'జాతకఫలం' (1954) చిత్రంలో ప్రేమపాశం అనే డ్యూయట్‌ను పి. సుశీలతో కలసి పాడేరు. ఆ చిత్రంలోనే 10 పాటలు పాడారు. అదే సినిమాని కన్నడంలో రాజ్‌కుమార్‌తో తీస్తే ఆ సినిమాకీ, తమిళంతో జెమినీ గణేశన్‌తో తీస్తే, ఆ సినిమాకీ పాట పాడేరు. 1953 **'పక్కింటి అమ్మాయి'**లో జపనీస్ సాంగ్ బాగా పాప్యులర్ అయ్యింది.

# ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం



నెల్లూరులో పుట్టి పెరిగిన శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం గారికి తండ్రి సాంబమూర్తి గారి దగ్గరనుంచి సంగీతంలో అభిరుచి ఏర్పడింది. సాంబమూర్తిగారు హరికథలు చెప్పేవారు. సంగీత విద్వాంసులు. చిన్నప్పటి నుంచి తండ్రిగారి పాటలు వినడం వల్ల, ఆయనలో సంగీతం నేర్చుకోవాలనే అభిలాష, సంకల్పం పునాదులయ్యాయి. చదువుకునే రోజుల్లోనే చిన్న చిన్న వేషాలు వేస్తూ పాటలు పాడుతూ తిరిగే బాలు ఇంజనీరింగ్ కాలేజీలో చదివే రోజుల్లో, టీనగర్ ఆంధ్రా క్లబ్ నిర్వహించిన పోటీల్లో ఒక పాట తానే రాసుకుని, ట్యూన్ చేసుకుని పాడడం జరిగింది. ఆ పోటీలకు న్యాయ నిర్ణేతలు ఎవరో తెలుసా? ఘంటసాల, సుసర్ల దక్షిణామూర్తి. ఆ ప్రదర్శనకు వచ్చిన ఎస్.పి. కోదండ పాణికి బాలు గాత్రం నచ్చింది. దాని ఫలితంగా 1964లో పద్మనాభం గారు నిర్మించే చిత్రానికి ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం గారికి ఎస్.పి. కోదండపాణి గారు అవకాశం ఇవ్వడం జరిగింది. 'ఏమి ఈ వింత మోహం' అనే పాటను ప్రముఖ గాయకులు కె. రఘురామయ్య, పి. సుశీల, పి.బి. శ్రీనివాస్‌లతో కలసి పాడారు. మొదటి ఛాన్స్ పెద్ద పెద్ద గాయనీ, గాయకులతో పాడడం వల్ల వారి ఆశీర్వచనాలు ఫలించాయి. ఆయనకు అదృష్టం కలసి వచ్చింది. తన టాలెంట్‌కి తగ్గ ఫలితం దక్కింది.

అవకాశం వచ్చి మొదటి సారిగా పాడడం, ఆయనకు పునాదిగా మిగిలింది.

# వాణీ జయరాం



30 నవంబర్ 1945 తమిళనాడు నైవేలీలో జన్మించారు. భారతీయ సినిమాలో ఆమె ఒక ప్రముఖ స్థానాన్ని సంపాదించారు.

1971లో సినీ రంగంలో ప్రవేశించి 4 దశాబ్దాలుగా ఆమె గాయనిగా వున్నారు. వేలకొద్ది సినిమాల్లో, ప్రైవేట్ ఆల్బమ్స్‌లో, కచేరీలలో పాల్గొన్నారు. ఏళు స్వరంగలుకుల్, కెలివియున్ నాయంగని, ఎన్నులిన్ ఎంగో, యారాదు సొల్లామల్, నానాయి నానా, మేఘమాయి, కవితై కేలుంగల్, నాధమేనుమ్ వంటివి కొన్ని ఉదాహరణలు.

కఠినతరమైన కంపోజింగ్, క్వాలిటీ పాటల కోసం ఎక్కువగా సంగీత దర్శకులు ఆమె కోసం, ఆమె పాట పాడాలని వెళ్లేవారు. ఆమె గొంతు రేంజ్‌లో ఫిలిం మ్యూజిక్, జగల్స్, పాప్, భజన్స్, సంప్రదాయ క్లాసికల్ మ్యూజిక్, జానపద గీతాలు ఆమెకు నచ్చినవి. పాడగలిగేది. హిందీ భాషలోనే కాకుండా తమిళ్, తెలుగు, కన్నడ, మళయాళం, మరాఠీ, ఒరియా, గుజరాతీ, బెంగాలీ భాషల్లో కూడా పాడారు.

ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాష్ట్ర అవార్డులే కాకుండా నేషనల్ అవార్డ్స్ కూడా పొందారు. ఉత్తమ గాయనిగా అశేష ప్రేక్షక లోకం ఆమెను గుర్తించారు.

బ్రాహ్మణ కుటుంబంలో పుట్టారు. తల్లి పద్మావతి. వీణ వాద్యకారుడు రంగరామానుజ అయ్యంగార్ గారి శిష్యురాలు. కడలూర్ శ్రీనివాస్ అయ్యంగార్ దగ్గర

# బాలాంత్రపు రజనీ కాంతరావు



29-1-1920లో పశ్చిమ గోదావరి నిడదవోలులో వెంకట్రావు, వేంకట రమణమ్మ దంపతులకు జన్మించారు. వెంకటరావు గారంటే ఎవరో తెలుసా? వెంకట పార్వతీశ్వర కవుల్లో ఒకరు. ఆంధ్రా యూనివర్సిటీలో బి.ఎ (హానర్స్) ప్యాసయ్యారు. కవిరాజహంస బిరుదు పొందారు. పింగళి లక్ష్మీకాంతం గారు ఆయనకు సాహిత్య గురువు. దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు, రజనీ గార్ని అల్లుడూ-మేనల్లుడూ అని పలకరిస్తే, ఈయన 'మావయ్యా' అనేవారు.

చిన్నతనంలోనే తల్లి మరణిస్తే, పిఠాపురంలో చిన్నమ్మ దగ్గర పెరిగి, వీధి నాటకాలు చూస్తూ, పద్యాలు పాడడం నేర్చుకున్నారు. స్కూల్లో టీచర్లు కూడా ఆయన చేత పద్యాలు పాడించుకునేవారు. 5 సంవత్సరాలకే కళ్యాణిరాగం ఆలపించేవారు. పాఠశాలలో చదివేటప్పుడు ఎన్నో రాగాలు నేర్చుకున్నారు. 18 ఏటకే తొలిసారి పాట రాసి, బాణీ కట్టారు. సంప్రదాయ పరిధిలో ప్రసిద్ధ కర్ణాటక రాగం, సమకాలీన ఆంధ్రేతర, భారతీయ, ప్రపంచ సంగీత ధోరణులను మనపాటకు నప్పేలా చేయడం - ఇలాగే సంగీత రచన సాగింది. ఆయన జీవనయానంలో ఆయన ప్రాచ్య సంగీతపు ఆలాపనా పద్ధతులు, సినీ దర్శకుడు బి.ఎన్.రెడ్డి గార్కి నచ్చి, 1945 **స్వర్గసీమ**లో భానుమతి పాడిన పాట 'ఓహోహో! పావురమా!', 1954లో **బంగారు పాప,** 1959లో

# సాలూరి రాజేశ్వరరావు



1921 అక్టోబర్ నెల శ్రీకాకుళంజిల్లా శివరామ్‌పురంలో సాలూరి సన్యాసిరాజు, గద్దెమ్మ దంపతులకు జన్మించారు రాజేశ్వరరావు. తండ్రిగారు విజయనగరం రాజాగారి దగ్గర మృదంగ విద్వాంసునిగా ఉండేవారు. సోదరుడు హనుమంతరావు, తండ్రి గారి దగ్గర సంగీత పాఠాలు నేర్చుకున్నారు. తర్వాత ద్వారం వెంకటస్వామి నాయుడు గారి దగ్గర గాత్ర సంగీతం నేర్చుకున్నారు. స్వస్థలంలోనూ, కాకినాడ, రాజమండ్రిలలో హరికథలు చెబుతూ, నాటకాల్లో కూడా నటించేవారు. 'బాల గంధర్వ'గా బిరుదు కూడా పొందారు.

గొంతును మెచ్చి బెంగుళూరులో ఒక గ్రామఫోన్ కంపెనీ ఆయన చేత పాటలు పాడించారు. దాంతో మంచి పేరొచ్చింది. ఆ రోజుల్లో గూడవల్లి రామబ్రహ్మం గారు పి.వి. దాసు గారి **'శ్రీ కృష్ణ లీలలు'** చిత్రానికి ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేశారు. ఆయన ప్రోత్సాహంతో 1935 సం॥లో రాజేశ్వరరావు గారికి శ్రీకృష్ణుని పాత్ర లభించింది. తర్వాత వేల్ పిక్చర్స్ వారి **'మాయా బజార్'** చిత్రంలో అభిమన్యుడిగా, 1937లో **'కీచక వధ'** చిత్రంలో ఉత్తర కుమారుడి వేషం దొరికాయి. కలకత్తా షూటింగ్స్ వెళ్లిన సమయంలో సైగల్, పంకజ్ మాలిక్‌లతో పరిచయమయి ఆయన దృష్టి సంగీతం వైపు మళ్లింది. వారి దగ్గర శిష్యరికం చేసి హిందుస్థానీ సంగీతంలో శిక్షణ పొందారు. అలా వేషాల నుండి సంగీతం వైపు జీవితం మళ్లింది.

# కె.వి. మహదేవన్



పూర్తిపేరు కృష్ణన్ కోయిల్ వెంకటాచలం మహదేవన్. తమిళ రాష్ట్రంలో జన్మించారు. చదువుకునే రోజుల్లోనే నాటకాలు వేయడం, పాటలు పాడడం, కచేరీలు చేయడం అలవాటు చేసుకున్నారు. **'మాతృభూమి'** చిత్రనిర్మాతకు ఒక బాలనటుడు కావలసివచ్చి మహదేవన్‌ను అడగడం జరిగింది. దాంతో అతడు ఎగిరి గంతేసి తమిళనాడులోని నగర్ కోయిల్ నుంచి మద్రాసు చేరుకోవడం తటస్థించింది. కొంత షూటింగ్ అవడం, తర్వాత ఆ చిత్రం పూర్తికాకపోవడం జరిగింది. కారణాలు అనేకం. ఏమైతేనేం మళ్లీ నాటకాలు వేయడం, సంగీతంలో ఇంకా కృషిచేసి మళ్లీ కచేరీలు మొదలుపెట్టడం జరిగింది. తర్వాత కొంతకాలానికి తమిళ చిత్రం 'తిరుమంగై అళ్వార్' అనే సినిమాలో మరొక ఛాన్స్ వచ్చింది. నెల జీతం మీద పని చేశారు. నెలకి ఓ రూపాయి. అతడిని ఒప్పించి ఆనాటి ప్రముఖ సంగీత దర్శకులు ఎస్.వి. వెంకట్రామన్ దగ్గర సహాయకునిగా చేర్చడం జరిగింది. ఎస్.వి. వెంకట్రామన్‌గారి మొదటి సహాయకులు కొళత్తూర్ మణి, టి. కళ్యాణం గారు పని చేసేవారు.

మోడరన్ థియేటర్స్ వారు, కళ్యాణం గారికి సంగీత దర్శకత్వం ఛాన్స్ వచ్చి వారు వెళ్లిపోవడంతో మహదేవన్‌కు మొదటి సహాయకుడిగా అవకాశం దొరికింది. సంగీతంలోని మెళకువలు, కంపోజింగ్, బిట్స్, బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌ల గురించి ఎన్నో

# రాజన్ - నాగేంద్ర



ఇద్దరూ అన్నదమ్ములే – 375 సినిమాలకు సంగీతం చేశారు. 200 కన్నడ సినిమాలు మిగిలినవి ఇతర భాషలు (తమిళ, తెలుగు, మళయాళం – తులు, హిందీ, సింహళ)

1933లో జన్మించారు రాజన్. 1935లో జన్మించారు నాగేంద్రప్ప. మైసూర్‌లోని శివరాంపేట వారి జన్మస్థలం. మధ్యతరగతి కుటుంబం. తండ్రి రాజప్ప కూడా మ్యూజీషియన్. హార్మోనియం, ఫ్లూట్ వాయించేవారు. మూకీ చిత్రాల నుండి ఆయన చిత్ర పరిశ్రమలో వున్నారు. టాకీలు వచ్చిన తర్వాత ఆయన వేరే ప్రోగ్రామ్స్‌లో వున్నారు. తండ్రి అడుగుజాడల్లో కుమారులు సంగీత ప్రపంచంలోకి వెళ్లారు. బిదారం కృష్ణప్ప అనే కర్ణాటిక్ మ్యూజీషియన్ వల్ల ప్రభావితులైయ్యారు రాజన్ గారు. టి. చౌదరయ్య దగ్గర వయోలిన్ నేర్చుకున్నారు. నాగేంద్ర జలతరంగ్ నేర్చుకున్నారు.

అనతికాలంలోనే ఇద్దరూ సంగీతంలో, వాద్యాలు వాయించడంలో నిపుణులయ్యారు. మైసూర్‌లోని చౌదరయ్య రామ మందిరంలో జరిగే కచేరీలు వినేవారు. హిందుస్తానీ, కర్ణాటిక్, వెస్టర్న్‌లలో అనుభవం సంపాదించారు. తర్వాత రాజన్ పై చదువులకు బెంగుళూరు చేరారు. కె.ఆర్. మార్కెట్ ఏరియాలోని ఎస్.ఎల్.ఎన్. స్కూల్‌లో చదివారు. తర్వాత సెంట్రల్ స్కూల్‌లో చదివారు. వయోలిన్‌లో స్టేట్ కాంపిటీషన్స్‌లో ఫస్ట్ ర్యాంక్ సంపాదించారు.

# రాజ్-కోటి



టి.వి. రాజు (తోటకూర వెంకటరాజు) తనయుడు తోటకూర సోమరాజును **'రాజు'** అని, ప్రముఖ సంగీత దర్శకులు సాలూరి రాజేశ్వరరావు కుమారుడు సాలూరి కోటేశ్వరరావును **కోటి** అని అంటారు సినీ పరిశ్రమలో. ఇద్దరూ కలిసి చక్రవర్తి దగ్గర పనిచేశారు. రాజ్ నోట్సు రాసుకుని, ఆర్కెస్ట్రా చేత ప్రాక్టీసు చేయించి కండక్ట్ చేసేవారు. కోటి మిక్సర్ దగ్గరుండి బాలన్స్ చేసుకునేవారు.

ఇద్దరూ విడిపోయాక రాజు సిసింద్రి, భరతసింహం. రాముడొచ్చాడు, సంభవం, ప్రేమంటే ఇదేరా, సూర్యపుత్రుడు వంటి చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు.

రాజ్-కోటి కలసి 250 చిత్రాలు చేస్తే, కోటి 100 చిత్రాలకు సంగీతం సమకూర్చారు. కోటి హై స్కూల్‌లో చదువుకునే రోజుల నుంచి సంగీతం ఇష్టపడి సాధన ప్రారంభించారు. 8 సంవత్సరాలు సంగీత దర్శకుడు వి. కుమార్‌తోనూ, చక్రవర్తితోనూ పనిచేశారు. పాటలకు సంగీతం కంపోజ్ చేయడం మొదలుపెట్టారు.

కోటి చక్రవర్తి దగ్గర గిటారిస్ట్‌గా పనిచేశారు. ఆయన దగ్గర 8 సంవత్సరాలు సహాయకుడిగా పని చేశారు. అనుభవం సంపాదించారు. ఎస్.డి. బర్మన్, ఆర్.డి. బర్మన్, లక్ష్మీకాంత్ ప్యారేలాల్ వంటి సంగీత దర్శకుల వల్ల ప్రభావితమై వారి రిథమ్ ప్యాట్రన్‌ను అలవరచుకున్నారు. తండ్రి సాలూరి రాజేశ్వరరావు గారి ప్రభావం ఈయన

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Gana+Swara+Mantrikulu+Revised](http://kinige.com/book/Gana+Swara+Mantrikulu+Revised)**

* * *